


...కి వెళ్ళేందుకు ఇస్త్రీ లాల్చీ
తీసి వేసుకుంటే చేతికింద
... చిరుగు కనిపించింది. అది తప్ప
... మరో లాల్చీ లేదు.
'ఛీ! వెధవ బ్రతుకు. నాలుగు
...లు కుట్టించుకుందామంటే ఏ నెల
...తే ... డబ్బు సరిపోదు. . .'
...మ్మ, పార్వతీ! సూదీ, దారం తెచ్చి
లాల్చీ కుట్టి పెట్టమ్మా!" దగ్గరగా
... వాలుకుర్చీలో కూర్చున్నాను.
'...! లాల్చీలు కుట్టేందుకు పార్వతి
... దొరికింది. రెండు నెలల నుంచి
...ంటే ఇంక్ బాటిల్ తేలేదు కాని
..." పక్క గదిలో నుంచి పార్వతి
...ద్వైతే ...పించింది కాని, అది
...ం కనిపించలేదు ఎంతసేపయినా.
'...దేవా! సూదీ, దారం తెచ్చి
...మ్మా! ఆఫీసుకి టైమయి
...ంది." ఈ సారి మా రెండో
...మ్మాయిని పిలిచాను.
...ండు. నాన్నా! ఎప్పుడూ ఏదో
...తొందరగానే ఉంటావు. ఎక్క...
... తెమ్మంటే తేవు కాని. . ."
... సూది, దారం తెచ్చి
... ...సి పోయింది.

... ...చ్చింది. 'నా పిల్లలు
... విప్పి ... అంటరానిలా పట్టు



పరికిణీలూ, బంగారు నగలూ కోరుకోరు కాని, నెలాఖరి రోజుల్లో అణా పైసా అయినా కటకటగానే ఉంటుంది మరి. నా దగ్గర ఉంచుకొని తేలేదని వాళ్ళకి నా మీద కోపం. చిన్న పిల్లలు . . పాపం! వాళ్ళకేం తెలుస్తుంది? చిరిగిన లాల్చీ కుట్టుకొని ... పడ్డాను. 'వాళ్ళంతా ఎక్కడో లోపల ఉంటారు. తలుపు వేసుకోమంటేనో?' అనిపించింది.

''మీనాక్షీ! ఓ మీనాక్షీ! ఇలా వచ్చి తలుపు వేసుకో'' అన్నాను.

''ఎందుకా అరుపులు? ఇప్పుడు తలుపులు వేసుకోకపోతే మీరు సంపాదించేసిన నిక్షేపాలు ... మాయమైపోతాయా ఏమన్నానా?'' అంటూ రుసరుస లాడుతూ వచ్చి తలుపు వేసుకుంది నా భార్యామణి.

నా మనసు చివుక్కుమంది. 'పిల్లలంటే చిన్నవాళ్ళు. కష్టసుఖాలు అర్థం చేసుకోలేరు. కాని, మీనాక్షి కేమయింది? ఎందుకిలా మారిపోయింది? డబ్బు లేకపోతే భర్త . . . భర్త కాకపోతాడా?' ఆఫీసులో నా సీట్లో కూర్చున్నా నాకు పని చెయ్యాలనిపించలేదు.

'మీనాక్షి ఎంత సౌమ్యంగా ఉండేది పెళ్ళయిన కొత్తలో! ఆఁ...మొదటి రాత్రి నా కింకా గుర్తే. ముగ్ధ మనోహరంగా అలంకరించుకొని వచ్చింది సిగ్గు తెరలు జారిపోతుండగా. పాదాలకు నమస్కరించింది.

''నీ కేం కావాలో చెప్పు. ఆకాశంలోని నక్షత్రాలు, సముద్రం అట్ట అడుగునున్న మంచి ముత్యాలు తెచ్చి ఇస్తానని అనను. కాని, నేను ఇవ్వగలిగేది నీకు తెలుసు. నువ్వు కోరింది తప్పక ఇస్తాను'' అన్నాను.

ఆమె నవ్వింది— మల్లెలు గుప్పుమన్నట్టు, వెన్నెలలు విరిసినట్టు.

''నిజంగా ఇస్తారా?'' వాలిపోతున్న కనురెప్పల నెత్తి అడిగింది.

''తప్పకుండా.'' ఆమె చేతిలో చెయ్యి వేసి వాగ్దానం చేశాను.

''ఇంత కాలం మా కుటుంబంలో ఎవరూ భార్యని పేరు పెట్టి పిలవగా వినలేదు. మా అక్కయ్యని పెళ్ళయినా బావగారు అక్కయ్యని పేరు పెట్టి పిలుస్తారేమో నా కెంతో కోరికగా ఉండేది. మీరూ అలా పిలవరూ?'' అంది ... .

నాకు మీనాక్షిని చూస్తే జాలనిపించింది. ''ఇంత చిన్న కోరికా నీది మీనాక్షీ!'' అన్నాను, నేను ఆమె కోసం ప్రత్యేకంగా చేయించిన ఒంటి ముత్యం ఉంగరం వేలికి తొడుగుతూ.

> ### తారతమ్యం
>
> ఆగ్రహించడంవల్ల నీ కన్న తక్కువగా ఉన్న వ్యక్తి నీ కన్న ఎక్కువ స్థాయికి వెళ్ళే అవకాశం ఏర్పడుతుంది.
>
> —ఎమర్సన్

[illegible] తను [illegible] స్త్రీకి [illegible] తను [illegible], తనూ, తన భర్త [illegible] గుర్తించబడాలి. అలా గుర్తించబడని నాడు ఆమె అహం దెబ్బ తింటుంది. అందుకేరా, మూర్తీ, నిన్ను నూటికి నూటి మాటంటున్నాం. అంతేకాని, నీ మీద అభిమానం లేక కాదు. నువ్వంటే గౌరవం లేకకాదు. ప్రతి స్త్రీ హృదయం అమృతంతో నిండి ఉంటుందిరా! ఆ ఆర్ద్రత దేముడు వాళ్ళ కిచ్చిన వరం. నిస్వార్థంగా తన భర్తకి, పిల్లలకి సర్వస్వం త్యాగం చెయ్యగలగడం ఒక్క స్త్రీకే చెల్లిందిరా, మూర్తీ!'' అన్నాడు సారథి ఆవేశంగా.

నేను నవ్వాను. కాదు, వికటాట్టహాసం చేశాను.

''సారథీ! నువ్వు స్త్రీ గురించి చాలా తెలుసుకున్నావు. కాని, నువ్వు తెలుసుకున్నది చాలా తక్కువరా! స్త్రీ అంత స్వార్థమూర్తి మరొకర్తి లేదురా ఈ లోకంలో'' అన్నాను.

''పిచ్చివాడా! నిన్ను కన్నది స్త్రీ. అంతెందుకు? నీ భార్యకి నీ మీద ప్రేమ లేదంటావ్! అంతేనా? నువ్వంటే ఆమె గుండెలో ఎటువంటి భావం నిండి ఉందో ఈ రోజే ఋజువు చేస్తాను. నీ పిల్లలకి, భార్యకి నువ్వంటే ప్రాణం. వాళ్ళు నీ కోసం ఏమైనా త్యాగం చేస్తారని నేడే ఋజువు చేస్తాను. స్త్రీ హృదయం మీద నాకు అపార విశ్వాసం'' అన్నాడు.

''సరే. నీ ఇష్టం. ఋజువు చెయ్యి. నా భార్యా పిల్లలకి నా మీద గౌరవ విశ్వాసాలు ఉన్నాయని ఋజువవడం కంటే నేను కోరుకునే దేముంది'' అన్నాను.

''అయితే, నువ్వు నేను చెప్పినట్టు మాత్రం వినాలి. నేను చెప్పే వరకూ నువ్వు కనీసం మాట్లాడకూడదు'' అన్నాడు.

కారు వెనక సీట్లో నేను పడుకున్నాను, సారథి ఆజ్ఞానుసారం. సారథి ఏం చెయ్యదలుచుకున్నాడో నాకు అర్థం కాలేదు. కాని, ఒప్పందం ప్రకారం వాడు చెప్పినట్టు వినక తప్పదు.

సారథి తలుపు కొట్టడం, గాజుల గలగల అన్నీ వినిపిస్తూనే ఉన్నాయి.

''చూడండమ్మా! మీరు రామ్మూర్తి భార్యగారా?'' సారథి గొంతులో వణుకు విని ఆశ్చర్యపోయాను. 'వీడికి నటనకూడా వచ్చా?' అనిపించింది.

''ఔను. ఆయన ఇంట్లో లేరు. ఎవరో డాక్టర్ సారథిగారట. వాళ్ళ ఇంటికి వెళతానన్నారు'' అంది మీనాక్షి.

''నేనేనమ్మా సారథిని. మీకు ఈ విషాద వార్త ఎలా చెప్పాలో తెలియడం లేదు. . .'' ఆమె నుంచి వచ్చే ఎఫెక్టు కోసం కాబోలు సారథి పూర్తిగా చెప్పకుండా ఆగిపోయాడు.

''ఏమయింది? ఆయన మీ ఇంటికి రాలేదా? ఎక్కడున్నారు?'' మీనాక్షి ఏడుస్తోంది కాబోలు మాటలు అస్పష్టంగా ఉన్నాయి.

''ఏమయిందమ్మా? నాన్నగారి కేమయింది?'' అని పార్వతీ, వైదేహీల గొంతుకలు.

''ఆయన మా ఇంటికి వస్తుంటే కారు క్రింద పడిపోయారమ్మా''—సారథి మాట ఇంకా పూర్తికాలేదు. మీనాక్షి కెవ్వున అరుస్తూ క్రింద పడిపోయింది. నేను సీటులోంచి లేవబోయాను కాని, సారథి మాటలు గుర్తు వచ్చి ఆగిపోయాను.

''ఏరి? మా నాన్నగారు ఎక్కడున్నారు?'' పిల్లలు ఒక వైపు తల్లికి శైత్యోపచారాలు చేస్తూనే సారథిని ప్రశ్నించారు. వాళ్ళ గొంతుల్లో ఎప్పటి చలిపితనమూ, అల్లరీ లేవు.

''కారులో ఉన్నారు. తీసుకువస్తాం'' అని కారు దగ్గరికి వచ్చాడు సారథి. నిండుగా కప్పుకున్న నన్ను మంచం మీద చేర్చారు సారథీ, సారథి డ్రైవరూ. తెలివి వచ్చిన మీనాక్షి సారథి పాదాలను చుట్టేసింది.

''బాబూ! నా భర్తని బతికించండి. మీ కేం కావలసినా ఇస్తాం. ఇదిగో, ఇవి తీసుకోండి'' అని మంగళసూత్రం గొలుసు అతని చేతిలో పెట్టింది. పార్వతి, వైదేహీ మౌనంగా చేతికున్న ఒక్క గాజులజత తీసి సారథి కిచ్చారు. అన్నీ ఒంటి కంటితో గమనిస్తున్న నా కనులలో ఆనందబాష్పాలు నిలిచాయి.

సారథి విరక్తిగా నవ్వాడు:

''చూడండమ్మా! ఈ డబ్బుతో అతని ప్రాణాలు కొనగలిగితే కొన్ని లక్షల రూపాయలు అతని పాదాల ముందు పోసి బతికించగలను. కాని. . . అతన్ని బతికించగలిగేది డబ్బు కాదమ్మా! రక్తం. . . క్షణాల మీద అతనికి రక్తం ఎక్కిస్తే బతుకుతాడు. కాని, అతనికి సరిపోయే రక్తం మా దగ్గర లేదు. డాక్టర్నై ఉండికూడా నా స్నేహితుని బతికించుకోలేక పోతున్నాననే తపన నన్ను చిత్రవధ చేస్తోంది.'' సారథి కంటినుంచి రెండు కన్నీటి బొట్లు రాలి పడ్డాయి. అతని నటనకి జోహార్లర్పించాను.

''బాబుగారూ! నా రక్తం పరీక్ష చేయించండి. మే మిద్దరం మేనమామ బిడ్డలమే! తప్పక సరిపోతుంది. ఆలస్యం చెయ్యకండి, బాబూ!'' అంది మీనాక్షి.

''మా రక్తంకూడా తియ్యండి, డాక్టర్‌గారూ! అమ్మ రక్తం చాలదేమో!'' పార్వతీ, వైదేహీ చేతులు చాపారు.

''మీదా! మీలో రక్తం ఏముందమ్మా! అతనికి రక్తం ఎక్కించి బతికించడం. . . మీరు రక్తం తీసినందుకు చనిపోవడం ఒకేసారి జరుగుతుంది. ఆ పని నా వల్ల కాదు'' అన్నాడు సారథి.

''అలా అనకండి, బాబుగారూ! ఆయన లేకపోయాక నేను బతికి నా ఒకటే, [illegible] ఆయన ప్రతకాలి. [illegible]

[illegible] ప్రేమ [illegible]!'' [illegible].

నాకు ఆనందంలో మాటలు రావడం లేదు.

''నిజమేరా, సారథీ! నువ్వే గెలిచావు. ఇక మీనాక్షిని బాధ పెట్టకు'' అన్నాను.

• • •

''చూడమ్మా! నువ్వు నాకు చెల్లెలు వంటి దానివి. నీ భర్త సుఖంగానే ఉన్నాడు. అతని ప్రాణం కోసం మీ రేం త్యాగం చెయ్యనవసరం లేదు. అతనికి కావలసినది మీ అభిమానం, ఆత్మీయత మాత్రమే. ఇంతకంటే మరేం చెప్పగలను?'' అన్నాడు సారథి అంతా వివరించి చెప్పాక.

''నిజమే అన్నయ్యా! నా వల్ల పొరపాటే జరిగింది. సంసారంలోని చికాకుల్ని సర్దుకోలేక ఆయన మీద విసుక్కునే దాన్ని. నా కళ్ళు తెరిపించారు'' అంది మీనాక్షి సంతోషంగా.

''చూడు, మూర్తీ! ఇకమీదట మీరు ఆర్థికంగా ఇబ్బందులు పడడానికి వీలులేదు. ఈ రోజుతో నీ జీవితం మలుపు తిరగాలి. పార్టు టైమ్ జాబ్ ఇస్తాను. మా క్లినిక్‌లో మాకు ఎకౌంటు చూసిపెట్టు. నీ ఆత్మాభిమానం నాకు తెలుసు. నేను ఉచితంగా ఇచ్చే డబ్బు నువ్వు తీసుకోవు కాబట్టే నేను ఎన్నాళ్ళ నించో ఎప్పాయింట్ చెయ్యాలనుకుంటున్నా ఎకౌంటెంట్‌ని ఈ రోజు ఎప్పాయింట్ చేస్తున్నాను'' అన్నాడు సారథి.

నా జీవితం మలుపు తిరిగిన రోజు . . . మీనాక్షి అనుమతితో ఆఫీసు స్టాఫ్ నంతటినీ ఇంటికి పార్టీకి పిలిచాను. రాజు, నీలిమ, సారథి, సుమతి, మా ఆఫీసులోని మిగతా స్టాఫ్, వారి భార్యలు మీనాక్షి వంటకాల్ని, మా ఇంటిని పొగుడుతూ హాస్యోక్తులు విసురుతూ ఉంటే. . . 'కంటకప్రాయమైన జీవిత మార్గాన్ని మలుపు తిప్పి గులాబీలబాట చేశావు. ఇది శాశ్వతం చెయ్యి, భగవాన్!' అనుకున్నాను. ★